జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 27 | జూన్ | 2026 ◆ పేజీలు : 3



# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ



**చింతకాని జూన్ 26 ప్రజాజ్యోతి :** మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డువద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అడిషనల్ డీసీపీ రామానుజం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటించే మార్గాలు, సభా ప్రాంగణం,హెలి ప్యాడ్,వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు, వీఐపీ కాన్వాయ్ ప్రయాణించే రూట్లలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యం

**వేంసూరు మండలం కల్లూరుగూడెం ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**వేంసూరు, జూన్ 26: ప్రజాజ్యోతి** ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఆగస్టు 15 నాటికి ప్రారంభించేలా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేంసూరు మండలం కల్లూరు గూడెంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణ పురోగతి, యంత్రాల ఏర్పాటు, మిగిలిన పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...

# మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజమే లక్ష్యం
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్
- డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, బాధ్యతగా కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

మిగతా 2 లో...

# గాంధీనగర్ గ్రామంలో రూ.10 లక్షలతో మంజూరయిన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**చింతకాని జూన్ 26 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం గాంధీనగర్ గ్రామంలో ఎంజిఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు రూ.10 లక్షల రుపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ఉప సర్పంచ్ వంగూరి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, గాంధీనగర్

మిగతా 2 లో...

# చెరువులలో అక్రమంగా మట్టి తరలిస్తే సహించేది లేదు

- రైతులు తప్పకుండా అనుమతులు తీసుకోవాలి.
- జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చెక్యామ్ల నిర్మాణాలతో సాగులోకి రానున్న మరింత ఆయకట్టు.
- జిల్లా నీటిపారుదల సీ.ఈ. మంగళపూడి వెంకటేశ్వర్లు



**నేలకొండపల్లి, జూన్ 26 ప్రజాజ్యోతి:** చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తే సహించేది లేదని జిల్లా నీటిపారుదల శాఖ సీ.ఈ. మంగళపూడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలం లోని కట్టుకాచారం లో జరుగుతున్న చెక్ డ్యామ్ నిర్మాణం పనులను శుక్రవారం పరిశీలించారు. అధికారులకు,

మిగతా 2 లో...

## చెరువులలో అక్రమంగా మట్టి తరలిస్తే సహించేది లేదు.

(మొదటి పేజీ తరువాయి...)

కాంట్రాక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. .చెరువులలో వాణిజ్యం కోసం ఎవరైనా మట్టి కావాల్సి వస్తే...ప్రభుత్వం కు రుసుం చెల్లించి అనుమతులు తీసుకుని మట్టి తీసుకెళ్లవచ్చునన్నారు. రైతులు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు తీసుకుని పొలాలకు తీసుకెళ్లవచ్చునన్నారు. కానీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారి పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చెరువులు, రిజర్వాయర్ లలో నీటి మట్టం పెంపోందించేందుకు మట్టి పూడిక తీత అవసరం అన్నారు. అందుకే నిబంధనల మేరకు మట్టి తరలించేందుకు అనుమతులు తీసుకుని రైతులు తరలించుకోవచ్చునన్నారు. జిల్లాలో రూ.15 కోట్ల తో కట్టుకాచారాం, సధాశివాపురం, పైనంపల్లి, ఊటవాగుతండా లలో చెక్ డ్యామ్ నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ ల వలన ప్రతీ చెక్ డ్యామ్ పరిధిలో కనీసం 2 వేల ఎకరాల వరకు సాగు విస్తీరణం పెరుగుతుందన్నారు. సాంకేతిక కారణాల తో నిలిచిన జక్కేపల్లి, జాన్వాడండా చెక్ డ్యామ్ లపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. వీటి వలన భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వచ్చే మే నాటికి చెక్ డ్యామ్ ల నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. నిర్మాణాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో నీటిపారుదల శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులను ఆగస్టు నాటికి భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చెక్ డ్యామ్ పరిశీలన లో రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుబూరు దయాకర్రెడ్డి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈఈ పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ గ్రామంలో రూ.10 లక్షల రుపాయలతో మంజూరయిన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)

సర్పంచ్ ఓర్సు వీరభద్రం, మర్కెట్ కమిటి డైరెక్టర్లు బందెల నాగర్జున,షేక్ కాసిం,మర్కెట్ కమిటి వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ ,గ్రామ జోనల్ ఇన్ చార్జి ఆలస్యం బసవయ్య,మండల కాంగ్రెస్ నాయకులు,కన్నెబోయిన సీతారామయ్య, నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, జోనల్ ఇన్ చార్జి ఇనుకుల్ల నాగ సురరెడ్డి,గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెనుగొండ వెంకన్న, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు జక్కుల అంజమ్మ,తాళ్లూరి బిందు, కనపర్తి వెంకటరావు,సీనియర్ నాయకులు ఆకార వెంకటేశ్వరరావు,కూరపాటి రాము,గోగుల శ్రీను,సోమా రామ్మూర్తి,సయ్యద్ ఉమర్ అలీ బాబా,నకులూరి సొందు,టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బత్తుల కొండలరావు,సలువాది లక్ష్మణ రావు,మారాభత్తుల జనార్ధన్ రావు,తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు.

## 58వ డివిజన్లో ఎస్ఐఆర్ వివరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శుక్రవారం మాజీ మంత్రి వర్యులు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పెద్దలు పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశనుసారం... 58వ డివిజనలో మాజీ టౌన్ ఈసీ మెంబర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెంపల వీరభద్రం ఆధ్వర్యంలో సర్ కార్యక్రమం లో బూత్ నెంబర్స్ 115,118, 119,120 121, 122 లో మొత్తం బూతులకు సంబంధించి 12 మంది బూతు ఏజెంట్లతో బూతుకు ఇద్దరు చొప్పున 6 బూతులలో ఎన్యూమరేషన్ ఫారములు బి ఎల్ ఓ తో కలిసి అందించడం జరిగింది .58.వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డివిజన్లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి డోర్ టు డోర్ స్థానిక ఓటర్లను కలిసి వారికున్నటువంటి సమస్యలపై మాట్లాడుతూ ఓటు గురించి అవగాహన తెలియపరుస్తూ అదేవిధంగా ఎస్ఐఆర్ గురించి మరియు మ్యాపింగ్ గురించి వివరించడం జరిగినది,, ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మాజీ డివిజన్ సెక్రెటరీ మాదిరాజు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి సోమయ్య, మట్టే రఘు,వి వి చారి జూపూడి సందీప్ కుమార్ ఇఎం ప్రసాద్ మహిళా నాయకురాలు కూరపాటి విజయ చింతమల్ల బాబురావు బాషిపొంగు వీరస్వామి ఫసలాది ఆదినారాయణ మరియు ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత






(మొదటి పేజీ తరువాయి...)

సందర్భంగా శుక్రవారం ఉదయం ఖమ్మం నగరం మమత రోడ్డు లోని వివిసి టాటా సర్వీస్ సెంటర్ నుంచి లాకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు, యువత, పోలీస్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తో కలిసి రన్ లో కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు పాల్గొని స్పూర్తినిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర చాల కీలకమని, యువతకు ఉపాధి కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి,డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే అప్రమత్తం కావాలని అన్నారు.యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడు కోవాలని, మాదకద్రవ్యాలుమత్తు పానీయాలు సేవించడం వ్యాధి కంటే ప్రమాదకరమని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని,ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు.డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని, యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా దూరంగా ఉండాలని, తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించ గలుగుతామ న్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యువత దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడితే మానసిక, శారీ రక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నా రు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నమన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1908 కు సమాచారం అందించాలన్నారు. మీ వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుందని అన్నారు.అనంతరం ప్రజలు, యువత,విద్యార్థులు, అధికారులతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు. తర్వాత "ఐయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్స్" సెల్ఫ్ పాయింట్ వద్ద ఫోటోలు దిగడంతో పాటు సైన్ బోర్డు వద్ద సంతకాలు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు,అధికారులు, యువత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి...)

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం 15.70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు జరుగుతోందని తెలిపారు.దేశం వంట నూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్–ఆయిల్ పామ్ (ఎన్ ఎంఈఓ–ఓపీ) పథకం క్రింద గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 6.82 లక్షల ఎకరాల్లో కొత్తగా ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, అందులో 2.44 లక్షల ఎకరాలు అంటే 36 శాతం తెలంగాణలోనే విస్తరించడం రాష్ట్రం సాధించిన గొప్ప విజయమని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 79,448 మంది రైతులు 2.94 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు.రానున్న రెండు మూడు సంవత్సరాల్లో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.గతంలో రాష్ట్రంలో కేవలం రెండు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు మాత్రమే ఉండేవని, రైతుల అవసరాలకు అనుగుణంగా కొత్త ఫ్యాక్టరీల ఏర్పాటుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి సిద్దిపేటలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారని, ప్రస్తుతం కల్లూరుగూడెంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చివరి దశకు చేరుకుందని, ఆగస్టు 15న ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు అనుగుణంగా ప్రతి జిల్లాలో ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు రూ.12 వేలుగా ఉండేదని, ప్రభుత్వం చేసిన నిరంతర కృషి ఫలితంగా ప్రస్తుతం టన్నుకు రూ.23,852కు పెరిగిందని మంత్రి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో పాటు శ్రీరామచంద్రుని అనుగ్రహంతో ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే అవకాశం లభించిందన్నారు. జిల్లాలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.బుగ్గపాడులో ప్రస్తుతం ఏర్పాటు అవుతున్న పరిశ్రమతో పాటు మరో రెండు మూడు నెలల్లో మరో రెండు మూడు పరిశ్రమలు కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అభివృద్ధి అన్ని రంగాల్లో ఖమ్మం జిల్లాను తెలంగాణలోనే నెంబర్ వన్ జిల్లాగా నిలపడం తన లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు విలువైనది

- బోనకల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభం
- ప్రతి అర్హుడూ ఓటు హక్కును పరిరక్షించుకోవాలి
- గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ





**బోనకల్, జూన్ 26(ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. శుక్రవారం బోనకల్ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఈ సర్వేలో తప్పనిసరిగా పాల్గొని తన ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సర్వే నిర్వహించే సిబ్బందికి పూర్తి సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక సవరణ ద్వారా కొత్తగా అర్హత పొందిన వారి పేర్ల నమోదు, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలు చేపడతారని తెలిపారు. అర్హత ఉన్న ఒక్కరి పేరు కూడా జాబితాలో మిగలకుండా ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని సూచించారు."ఓటు హక్కు ప్రతి పౌరుడి గౌరవం.. ఓటరు జాబితాలో మీ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోండి. ప్రత్యేక సమగ్ర సవరణలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణలో మీ వంతు బాధ్యతను నిర్వర్తించాలని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అజ్మీర లక్ష్మణ్ , ఏపీవో బసవోజు కృష్ణ కుమారి, బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలారాజేశ్వరి, రెవెన్యూ అధికారులు, బి ఎల్ వోలు, సంబంధిత అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ సందడి



**నేలకొండపల్లి, జూన్ 26 ప్రజా జ్యోతి:**కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా రెండో రోజు శుక్రవారం మండలంలో పంచాయతీలలో బీఎల్ లు ఎన్యూమరేటర్ ఫారాల పంపిణీ తో సందడి నెలకొంది. మండలం లోని పలు గ్రామాలలో ఆయా పార్టీల బీఎన్ఏ లు ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఎన్యూమరేటర్ ఫారాల పంఫిణీ లో బూత్ ఏజెంట్ లు పాల్గొంటున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లోని 13,14 వ వార్డులలో జరిగిన ఫారాల పంపిణీ కార్యక్రమంలో బీఎల్ఎ అన్నపూర్ణ తో పాటు పలు పార్టీల నాయకులు మాదాసు ఆదాం, బాజా నాగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంను తహశీల్దార్ రాంప్రసాద్ పర్యవేక్షించారు.

## బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**కారేపల్లి, జూన్ 26, ప్రజా జ్యోతి:** వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ శుక్రవారం సింగరేణి మండలంలో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కారేపల్లి కీ చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామాజిక వేత్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల ప్రమాదాశాత్తు గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అయన ఇంటికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ సుతారి మేస్త్రీ విశ్వనాథపల్లిగ్రామానికి చెందిన చిత్తులూరి వీరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. కారేపల్లికి చెందిన తలకలపల్లి శ్రీనివాస్ ఇటీవల గాయపడడంతో ఆయనను పరామర్శించి ఓదార్చారు. భాగ్యనగర్ తండా, డీబి సెంటర్ కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి జర్పుల చంద్రు భార్య అంకి మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను, మృతురాలి కుమారులు వీరన్న, నాగేష్ లను పరామర్శించి సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వార్డు సభ్యులు భూక్య కిషన్, గుగులోత్ నాగేశ్వరావు, జర్పుల సందీప్, అజ్మీర మమత, కాంతారావు, రాజేష్, నాయకులు వాంకుడోత్ నరేష్, భూక్య రాంకిషోర్, గడ్డం వెంకటేశ్వర్లు, జర్పుల ప్రసాద్, లావుడియా లచ్చు, అజ్మీర శంకర్, మత్రు, బానోతు వెంకిట్యా, బానోత్ కోటి, గుగులోత్ హారు, వాంకుడోత్ విజయ్, గుగులోతు దళ్ సింగ్, భూక్య మోతిలాల్, కాకటి సాయి, జహిర్, అశోక్, భూక్య రాంకీ, చందావత్ నాగేష్, నాయవాది ధరవత్ చందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తూము ప్రకాశరావు 44వ వర్ధంతి సభ



**బోనకల్, జూన్ 26(ప్రజా జ్యోతి):** నేడు అమరజీవి కామ్రేడ్ తూము ప్రకాశరావు 44వ వర్ధంతి కార్యక్రమం శనివారం మండల పరిధిలోని కలకోట లో నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు.ఈ సందర్భంగా తూము ప్రకాశరావు స్మారక స్థూపం కు పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ వర్ధంతి సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

## కొమ్ముగూడెంలో యువతకు టైలరింగ్ లో శిక్షణ

- సర్పంచ్ కల్తి భద్రయ్య.



**కారేపల్లి, జూన్ 26, ప్రజా జ్యోతి:** ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో యువతకు ఉపాధి శిక్షణలో భాగంగా యువ శిక్షణ కేంద్రం ఇల్లందు వారిచే సింగరేణి మండలం కొమ్ముగూడెం లో టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ కల్తి భద్రయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రంలో యువతులకు అడ్వాన్స్ కుట్టు పని, బ్లౌజ్ డిజైనింగ్ ఎంబ్రాయిడరీ, డ్రెస్ మేకింగ్ పై శిక్షకులు ట్రైనింగ్ ఇస్తున్నారు. శిక్షణార్థులకు సర్పంచ్ కల్తి భద్రయ్య శిక్షణా మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శిక్షణ పొందిన యువతులకు సర్టిఫికెట్ల ఇవ్వడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపటం ఈ శిక్షణ ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీ లోకేశ్వరి, వైటీసీ మేనేజర్ సన్నీ, శిక్షకులు విజయకుమారి, చైతన్య కుమార్, మల్లయ్య, వార్డ్ నెంబర్ పెనక నాగేష్, కరపటి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న కోటమైసమ్మ ఆలయంలో వేలంపాట



**కారేపల్లి, జూన్ 26, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఏడాది కాలపరిమితి తో టెంట్ సామాను కిరాయికి ఇచ్చుకోవడానికి, కొబ్బరి చిప్పల పోగు చేసుకోవడానికి వేలం పాటను ఈనెల 29వ తారీఖు సోమవారం నాడు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ పట్టాభి రామారావు, ఈవో కే. వెంకటయ్య తెలిపారు. జూలై 1వతేది 2026 నుండి 30జూన్2027 కాలపరిమితి తో కోట మైసమ్మ తల్లి ఆలయ పరిసరాలలో టెంట్ సామానుల నిర్వహణ, కొబ్బరి చిప్పల పోగు చేసుకోవడానికి ఈ వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. టెంట్ హౌస్ నిర్వాణ కోసం రూ.లక్ష, కొబ్బరి చిప్పల కోసం రూ.ఐదు వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన వచ్చునని వారు తెలిపారు. కొబ్బరి చిప్పల పోగుకు జాతర సమయంలో 20 రోజులు అవకాశం లేదన్నారు. ఆ సమయంలో వేరే టెండర్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

## అర్బన్ డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ గా సిద్ధం శెట్టి శ్రీకాంత్



**ఖమ్మం జూన్ 26 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ... రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ వైస్ చైర్మన్ సిద్ధంశెట్టి శ్రీకాంత్.. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, మహాత్మా గాంధీ ఫౌండేషన్, పౌరసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పులిపాటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ పులిపాటి ప్రసాద్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను పొందారు.తెలంగాణ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న ఆర్యవైశ్యుల స్థితిగతులను వారి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి అభివృద్ధికి కృషి చేసే విధంగా నియామకపు ఉత్తర్వుల్లో....తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పొందుపరిచారు.ఈ సందర్భంగా సిద్ధం శెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ... తనకు అప్పగించిన బాధ్యతలను త్రికరణ శుద్ధిగా నిర్వహిస్తానని తెలిపారు .జిల్లా అధ్యక్షులు. పసుమర్తి సీతారామచంద్రరావు, వనమా సూరి. వనమా విశ్వేశ్వరరావు. కొంకిమళ్ళ మృత్యుంజయ ,గుప్తా, ఖమ్మం మూడవ నగర అభివృద్ధి సాధన సమితి అధ్యక్షులు వెలంపల్లి వెంకట సుబ్బారావు, చేడే జనార్ధన్, కోదు మూరు భద్రయ్య, గుమ్మడవెల్లి శ్రీనివాస్, గొల్ల రాధాకృష్ణ, కో దుమూరి జగన్నాథం, మాశెట్టి వరప్రసాద్ తదితరులు శ్రీకాంత్ కు అభినందనలు తెలియజేశారు.

## రైతు ఆశీర్వాద సభ ప్రాంగణాన్ని పరిశీలించిన పువ్వాళ్ళ రాయల

**చింతకాని జూన్ 26ప్రజాజ్యోతి :** ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చింతకాని మండల పరిధిలోని మత్కేపల్లి క్రాస్ రోడ్ లో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభ ప్రాంగణాన్ని సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డింగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, మరియు మండల కాంగ్రెస్ నాయకులతో పరిశీలించారు ఈ కార్యక్రమంలో.. మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

